# కాలమ్ దాటని కథ

## చిదంబర రహస్యం

చిన్ననాటి క్లాస్‌మేట్స్ అయిన స్నేహితురాళ్ళు కవిత. లత. తమ భర్తలతో తాజ్‌మహల్ చూడటానికి బయలుదేరారు.

పైగా అది హనీమూన్ ట్రిప్ కావటంతో వాళ్ళపని. "ముప్ఫయి ఎంట్రేసులు". "అగవై కిస్సులు" అన్నట్టుంది! అంత సంతోషంలోనూ కవిత."మన క్లాసు మేట్సులో మనం పెళ్ళి చేసుకోవటం బాగానేవుంది.కాని ...మన త్రివేణి ఏమిటీ- 'ఎం డి.' డిగ్రీ చేతికొచ్చినా, పెళ్ళి చేసుకోదు. ఇక అది వృద్ధకన్యగానే ఉండి పోతుందిలా వుంది?" అంది బాధగా. ఆ మాటలు వింటూనే లత "భలేదానివి!ఈ మధ్య అది నాకో రహస్యం చూచాయగా చెప్పింది!" అంది.



"ఏ రహస్యం!" అంది కవిత.

"అదెవరినో ప్రేమించి భగ్న ప్రేమికురాలైందిట!" చెప్పింది లత.

"ఆహా! అంత కథ నడిపిందా!ఆమ్మో ఎంత నంగనాచిలా వుంటుంది!" అంది కవిత.

"ఒకరితో కాదే తల్లీ....! దానికి నలుగు రైదుగురు బాయ్‌ఫ్రండ్స్ వుండేవారట!" అంది లత.

ఇలా వాళ్ళు రకరకాల కబుర్లు చెప్పుకుని తమ భర్తల్ని తీసుకుని తాజ్‌మహల్‌కు వెళ్ళగానే. అక్కడ త్రివేణి కనబడింది లత. కవిత ఆశ్చర్యపోయారు. కవిత లతలు తమ భర్తలను పరిచయాలు చేశారు. త్రివేణితో కలసి డిన్నర్ తీసుకున్నారు.

అంతా అయ్యాక కవిత ఇక వుండలేక "ఏం త్రివేణీ.... నీకూ బాయ్ ఫ్రండ్స్ ఉండే వారని తెలిసింది? ఎందుకు పెళ్ళి చేసుకోలేదు!" అంది. త్రివేణికి వళ్ళు మండింది. "నువ్వు మీ ఆయన్ని. లత దాని మొగుణ్ణి అడిగి తెలుసుకోండి!" అంది. అక్కడి నుంచి నిష్క్రమిస్తూ.

—ఎం. డి. సౌజన్య

చింది.

"లక్ష్మణుడు అననివి కూడా అన్నాడని వూహించు కొనెదవేల? ఇప్పటికి నీ చేత పరిచర్య చేయించుకొనుట నాకు భయము. బ్రాహ్మణ బిడ్డవని ఈ ఆర్యావర్తంలో భుజబలంగల క్షత్రియులకన్నా బుద్ధి బలంగల బ్రాహ్మణులే మిన్న. అందులో నీవు మరీని. లేనిపోని వూహలు వూహించుకొని కవిత్వం చెప్పకు. మగవాడు తన వాడాయెనని మగువ గర్వపడి మరిదిని ఏమయినా అనిన మనసు విరుగునేమో. ఇన్నాళ్ళయి యీ యింటిలో వుంటున్నాను. ఈ మీ ఉత్తరాదివారి అలవాట్లు నాకు యింకనూ అలవడలేదు."

"ఆ మాటకొస్తే ఒదినగారి ఒక పుట్టిల్లు దక్షిణమే కదా. మరొక పుట్టిల్లు పరదేశం కూడాను. ఆమె కూడా ఆర్యుల ఆచారవ్యవహారాలకు నీవలెనే అలవడలేదు" అన్నాడు లక్ష్మణుడు నవ్వుతూ.

"అహో! హసాదు లక్ష్మణా! అందుకనే కాబోలు మీ అన్నదమ్ములు నా రెండు పుట్టిళ్ళనూ నేలమట్టము చేసివైచి పిన తండ్రులకు పట్టము గట్టితిరి. మహారాజు ప్రేమయే లేకున్న యీ సీత నేడెక్కడ వుండెడివో" అన్నది సీత.

"మహారాణిగనే వుండెడిది. అదట్లా వుంచు సీతా! సరమ వచ్చినదట కదా. కనిపించనేలేదేమి? వియ్యపురాలి గర్వమా లేక మహారాణి పినతల్లి తనమా?" అన్నది కౌసల్య.

"అదేమీలేదు మహాదేవీ.వాల్మీకిఆశ్రమ ప్రాంతంలో వున్న మా అమ్మగారిని చూట్టానికి వెళ్ళింది. మహాదేవీ! మాతృస్వామ్యం ప్రకారం నా తల్లి అప్సరసకదా నన్ను బ్రాహ్మణ బిడ్డ అందురేమి?" అన్నది సీత.

"బ్రాహ్మణ బిడ్డయే కొంత నయము ఇప్పుడు నీవు దేవతవు. మానవాంగననైన నేను నిన్ను ఏమనవలయునో తెలియకున్నది. ఇక యీ సంభాషణ చాలించి శ్రీరామా! చంద్రసేన నాట్యం చూడండి. ఔనూ హనుమ ఎక్కడ?" అన్నది కౌసల్య.

"మహాదేవీ! కుమార లక్ష్మణుడు చెప్పినట్లు కోతి వితంతువుల సమస్యా పరిష్కారంకోసం తారాదేవితో హనుమ హిమగిరికేగినాడు. ఏ క్షణమునయినా రావచ్చును. కాకపాదీ! చాటున నుంచుంటివేమి?" అన్నది సీత.

అంతవరకూ స్తంభం చాటున నుంచుని వింటున్న కాకపాది ప్రాణాలు పైకెగిరి పోయినయి. దాని అవస్థ చూసి కౌసల్య సీతతో—

"ఇది మీ మామగారి కాలం నుంచీ ఇక్కడ దాసి." అన్నది.

"అందుకనేనా? గూఢచర్యకు వీలు కలిగినది. దేశము సుభిక్షముగనున్నప్పుడు. యుద్ధములు లేనప్పుడు గూఢచర్య అవసరము లేదు. అలవాటయిన యీ గూఢచారులు మాత్రము ఏదో ఒక పనికిమాలిన విషయం మీద వృత్తి కొనసాగిస్తూనే వుంటారు." అంది సీత.

నా కొంప మునిగింది అనుకుంది కాకపాది లోపల్లోపల.

ఇంతలో చంద్రసేన నాట్యం ప్రారంభమయింది. నృత్య తాళగానములు తమ మనోహర ధ్వని నిలయ విన్యాసం చేస్తున్నాయి.

చంద్రసేన వివాహ నృత్యం ప్రదర్శిస్తోంది. సంయోగవేళ తన్మయాకృతి అయి. నఖశిఖ పర్యంతం సుందరాకృతి అయి! వెన్నెల పోగుచేసి విగ్రహం మలచినట్లు ఒంచుకున్న తల యెత్తలేక సిగ్గుల భరిణ అయి పెళ్ళికూతురు తనం ప్రదర్శిస్తోంది. ఆమె కన్నుల కొనల యందు వెన్నెలలు మెలికలువడి సర్వ ప్రకృతీ పరస్పరం ఆకర్షితమైనట్లు ఎన్నడూ లేనిది కౌముదికీ తామరకూ చెలిమిఅయినట్లు చంద్రసేన మొగమున ఏదో ప్రేమ రేఖ తాండవించి చూసేవాళ్ళ గుండెలయందు రకరకాల భావాల్ని ఉప్పతిల్ల చేస్తున్నది. ఒక్క లక్ష్మణుడే కొద్దిగా అనుమానించాడు. మిగతావాళ్ళు ఆ పెళ్ళికొడుకు శ్రీరామచంద్రుడే అయినట్లూ ఆ పెళ్ళి కూతురు చంద్రసేన అయినట్లూ సీతతో సహా అందరూ భావించారు. అక్కడ వాతావరణం కెరటాలు లేని పాల సముద్రం లాగా ఆ సముద్ర మధ్యంలో తామరపువ్వు ఉయ్యాల ఊగుతున్న లక్ష్మీదేవి సమక్షంలా వుంది.

సీతకు చంద్రసేనతో తాదాత్మ్యం కలిగింది. ఆమె నృత్యం విచిత్రమై ఇంద్రియాతీతమై అతీత మనోవికారమై శాంతంగా సమైక్యంగా వికార రహితమైన ఆత్మ పరమాత్మయందు ప్రవేశించినట్లుగా పరమ ఉచ్ఛమమైన ప్రకృతి నిశ్చలమై నిశ్రేయ హేతులైనట్లు లక్ష్మణునకు తోచింది. మృదంగము మోయించినట్లు లేదు. తాళములు వేసినట్లు లేదు. వీణ కదిలినట్లులేదు. చెవులూ. కన్నులు ఒకటై చూసిన రూపానికీ. విన్న శబ్దానికి భిన్నత్వం కనపడక ఆ రెండూ మనస్సు ద్వారా ఆత్మకు తగిలిన వన్న గుర్తు కూడా లేకుండా సనాతనుడి అనంత క్షీరసాగరమధ్యస్థ శేషతల్పనిద్రిత నారాయణుని ఉచ్ఛ్వాస నిశ్వాసముల వలె వున్నాయి. ఆ క్షణంలో లక్ష్మ